ఉదయం★ ★

ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM ~~THE CAPITAL~~

File Copy
Director of Information and Public Relations, Hyd. A.P.

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
క్యాజువల్ 99 అం॥ వరకు
కంట్రాక్టు కాలం అం॥1కి 4-00
100 అం॥ 12 నెలలు 3-00
కంపెనీలు టెండరు కోరు నోటీసులు 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు 4-00

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

110634

ఆదర్శమైన అండర్ గ్రౌండ్ ఎయిర్ కండిషన్డ్
ఆల్ఫా రెస్టారెంటులో
భోజనం చేయండి
* రుచికరమైన ఇంగ్లీషు-మొగలాయి పదార్థాలు
* ఆహ్లాదం చేకూర్చే చల్లని పానీయాలు
ఆల్ఫా హోటల్ బిల్డింగ్, స్టేషన్ ఎదుట
సికిందరాబాద్-ఫోన్ : 74211

సంపుటి:3 సంచిక 243 * సికిందరాబాద్ 7-6-1963 శుక్రవారం * 6 పేజీలు: 7 నయాపైసలు

9150 లక్షల డాలర్ల మేరకు ఇండియాకు ఋణ సౌకర్యం

తృతీయ ప్రణాళిక మూడవ సంవత్సరంలో లభింప చేయడానికి భారత సహాయక సంస్థ వాగ్దానం: పారిస్‌లో అధికార ప్రకటన

అదనపు అవకాశాలపై వచ్చేనెల వాషింగ్టన్‌లో తిరిగి పరిశీలన

పారిస్, జూన్ 6 (రాయిటర్)

భారతదేశ తృతీయ ప్రణాళికలోని మూడవ సంవత్సర కార్యక్రమానికి సుమారు 9150 లక్షల డాలర్ల సహాయం అందజేయడానికి భారత సహాయక సంస్థ వాగ్దానం చేసినట్టు నేడు ఇక్కడ ప్రకటించారు.

ఈ నెల నాలుగైదు తేదీలలో భారత సహాయక సంస్థ సమావేశం జరిగిన అనంతరం ఈ ప్రకటన నేడు ఇక్కడ ప్రచురించారు.

వాషింగ్టనులో వచ్చే నెల జరగనున్న మరొక సమావేశంలో అదనపు సహాయం అందజేసే విషయాన్ని ప్రకటించే అవకాశం ఉన్నదని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ వాగ్దానాలను అమలు పరచగలమని వీలయినంత త్వరలో స్పష్టమైన హామీ ఇవ్వడం, ఈ రుణంలో అధిక భాగాన్ని ప్రాజెక్టులకు ముడిపెట్టక పోవడం ముఖ్యావసరమని ఈ సంస్థ భావించింది.

ఈ ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

"ఈ సంవత్సరంలో కొంతకాలం పోయిన తరువాత తాము మరికొంత సహాయం చేస్తామని వాగ్దానం చేయగలమని కొంతమంది సభ్యులు అన్నారు. 1963-64వ సంవత్సర కార్యక్రమానికి అదనపు సహాయం అందజేయగలమని సభ్యుల వాగ్దానాలను పరిశీలించే నిమిత్తం వాషింగ్టన్‌లో వచ్చే నెల మరొక సమావేశం ఏర్పాటు చేయాలని అమెరికా ప్రతిపాదించగా సభ్యులు అంగీకరించారు.

"అదనపు రుణసహాయం అందజేయడానికి ఇతర దేశాల సభ్యులు వాగ్దానం చేసే పక్షంలో 45కోట్ల డాలర్ల వరకూ అమెరికా తన సహాయాన్ని పెంచగలదని ఆ దేశ ప్రతినిధి సూచించారు.

"ఈ సహాయంలో వీలయినంత ఎక్కువ మొత్తాన్ని తక్కువ వడ్డీరేటుపై గ్రాంట్లురూపంలో కానీ, లేక దీర్ఘకాలిక రుణాల రూపంలో కానీ అందజేయవలసిన ఆవశ్యకతను కూడా ఈ సంస్థ గుర్తించింది. 1963-64వ సంవత్సరానికి అందజేసే రుణాలు లోగడకంటె అనుకూలమైన షరతులపై ఉంటాయని పెక్కు మంది సభ్యులు ప్రకటించారు."

తృతీయ ప్రణాళిక తొలి రెండే

(మిగతా 6వ పేజీలో)

నల్లానీళ్లకోసం జరిగిన కొట్లాటలో 11 మందికి గాయాలు

అకోలా, (మహారాష్ట్ర) జూన్ 6 (పి.టి.ఐ)

ఇక్కడ ఒక కాలనీలో నిన్నరాత్రి రెండు వర్గాలమధ్య జరిగిన కొట్లాటలో 11 మంది గాయపడ్డారు.

పోలీసులు వెంటనే జోక్యం చేసుకొని పదుగురిని అరెస్టుచేశారు.

నల్లావద్ద నీళ్లు పట్టుకొనే విషయంలో ఇద్దరు స్త్రీలమధ్య ప్రారంభమైన ఈ ఘర్షణలో చివరలో లాఠీలు ఇటుక బెడ్డలు స్వేచ్ఛగా ఉపయోగించడం జరిగినది.

ఆస్ట్రియా పర్వతారోహక బృందం వైఫల్యం

ఖాట్మండూ, జూను 6 (పి. టి ఐ)

ధవళగిరి-2 (25,428 అడుగులు) అధిరోహణ ప్రయత్నాన్ని విరమించిన ఆస్ట్రియా పర్వతారోహక బృందం మౌంట్ నెలా (25,218 అడుగులు)ను అధిరోహించడంలో కూడా విఫలులైనట్టు నేడిక్కడికి అందిన సమాచారం బట్టి తెలుస్తున్నది.

మౌంట్ నెలాను అధిరోహించడానికి ఇంతవరకు ఎవరూ యత్నించలేదు కాని ధవళగిరి-2ని ఎక్కడానికి గత సంవత్సరం దక్షిణ కొరియన్ బృందం ఒకటి ప్రయత్నించినది.

కడమడామ్ సురక్షితం

హైదరాబాదు జూను 6 ఎ ఎస్ ఎస్

కడెండామ్ మళ్లీ చెడిపోయిందన్న వదంతులు పూర్తిగా నిరాధారమైనవని ఇరిగేషను శాఖ నేడు తెలిపినది.

భారత అధికార వర్గాల హర్షం

వాషింగ్టన్ సమావేశంలో కొరత భర్తీకాగలదని ఆశాభావం

న్యూఢిల్లీ జూన్ 6. (పి టి ఐ)

తృతీయ ప్రణాళిక మూడవ సంవత్సరానికి 9148 లక్షల డాలర్ల రుణ సహాయం చేయడానికి భారత సహాయక సంస్థ వాగ్దానం చేయడంపట్ల ఇక్కడ అధికార వర్గాలవారు హర్షం ప్రకటించారు.

ఈ రుణసహాయంలో అధిక భాగాన్ని ప్రాజెక్టులకు ముడిపెటరాదని భావించినందుకు కూడా ఈ వర్గాలవారు హర్షం వ్యక్తం చేశారు. ఈ విధంగా ప్రాజెక్టులకు ముడిపెట్టకపోతే భారత ఆర్థిక వ్యవస్థను సరళతకు వలసిన దిగుమతులకు ఆర్థిక సంపత్తి సమకూర్చుకోవడానికి వీలుకలుగుతుంది.

వర్తమాన ఆర్థిక సంవత్సరానికి వలసినది 1255 లక్షలడాలర్లకు ఈ సహాయ మొత్తం తగినప్పటికి అదనపు సహాయంపై వాగ్దానాలను పరిశీలించడానికి భారత సహాయక సంస్థ వచ్చేనెల వాషింగనలో సమావేశమవుతుందని వారు పేర్కొన్నారు.

అదనపు సహాయం చేయడానికి ఇతర దేశాలు చేసే వాగ్దానాలనుబట్టి తన సహాయాన్ని 45 కోట్ల డాలర్ల వరకూ పెంచుకోవడానికి తాము సిద్ధమేనని అమెరికా ప్రతినిధి చేసిన సూచననుకూడా వారు పేర్కొన్నారు.

భారతదేశ ఇబ్బందులనూ, ఆవల్ల ఏర్పడిన ప్రమాదాన్ని గ్రహించి మిగతా 44 కోట్ల లక్షల డాలర్ల రుణ సహాయాన్ని కూడా వచ్చే సమావేశంలో ఈ సంస్థ అందజేయగలదని ఈ వర్గాలవారు ఆశిస్తున్నారు.

ఆర్థికాభివృద్ధి సహాయాన్ని "తేలిక షరతులపై" అందజేయాలని, ఈ రుణంలో ఎక్కువ భాగాన్ని ప్రాజెక్టులకు ముడిపెటరాదని ఇండియా పెక్కుసార్లు చేసిన అభ్యర్థనను గుర్తించి భారత సహాయక సంస్థ ప్రకటంలో పొందుపరచడం పట్ల ఇండియా అధికార వర్గాలవారు ఉభయులూ సంతృప్తి ప్రకటించారు. భారతదేశం చేసిన ఈ అభ్యర్థనను ప్రపంచ బ్యాంకు అమెరికాలు పూర్తిగా సమర్థించాయి. ఈ రుణసహాయంలో ఎంతమేరకు ప్రాజెక్టులకు ముడిపెట్టరో ఆ విషయంపై వివరాలకోసం ఇండియా ఇప్పుడు నిరీక్షిస్తున్నది. భారతదేశానికి సహాయం చేస్తామని ప్రకటించిన వివిధ రాజ్యాలతో సహాయం వినియోగించుకొనే విషయంపై ఇండియా త్వరలోనే సుముఖ సంప్రదింపులు ప్రారంభిస్తుంది.

దిగుమతి విధానం సడలే సూచన

రుణ సహాయంలో అధిక భాగం ప్రాజెక్టులకు ముడిపెట్టని పక్షంలో ప్రస్తుత కఠిన దిగుమతి విధానాన్ని స్వల్పంగా సడలించే అవకాశం ఉన్నదని దీనివల్ల కలిగే తక్షణ సత్ఫలిత మిదే ముడి పదార్థాలనూ వస్తువులనూ అధి

(మిగతా 6వ పేజీలో)

బ్రహ్మపుత్రపై రెండంతస్థుల వంతెనకు నేడే ప్రారంభోత్సవం

గౌహతి, జూను 6 (పి టి ఐ)

పదికోట్ల అరవై లక్షల వ్యయంతో బ్రహ్మపుత్రానదిపై నిర్మించిన రెండంతస్థుల వంతెనకు ప్రధాని నెహ్రూ రేపు ప్రారంభోత్సవం జరుపుతారు

ఇండియా నదులలో కెల్లా పెద్దదైన బ్రహ్మపుత్ర పై వంతెన నిర్మాణానికి ప్రధాని 1960 సంవత్సరం జనవరి మాసంలో శంకుస్థాపనచేశారు

ఈ వంతెనవల్ల అస్సాం లోను, ఇండియా ఈశాన్య ప్రాంతంలోను రైలు, రోడ్డు మార్గాలద్వారా రాకపోకలకు సౌలభ్యం ఏర్పడుతుంది

ప్రధాని నెహ్రూ రైల్వేల మంత్రి సర్దార్ స్వరణ్‌సింగుతో కలిసి రేపు ఢిల్లీనుండి ఒక ప్రత్యేక విమానంలో ఇక్కడికి చేరుకొంటారు

వంతెన ప్రారంభోత్సవం అనంతరం ఆయన విమానం ద్వారా తేజ్‌పూర్ చేరుకొని నేఫా పర్యటన ప్రారంభిస్తారు.

కేప్‌కెనవరాల్‌లో రాష్ట్రపతి రాకెట్ ప్రయోగ సందర్శన

కేప్ కానవరాల్ జూన్ 6 (పి.టి.ఐ.)

మినిట్ మన్ ఖండాంతర వేధి క్షిపణి ప్రయోగించగా భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ గత రాత్రి ఇక్కడ తిలకించారు.

లక్ష్యానికి చేరడంలో ఈ క్షిపణి గమనాన్ని ఆయన తిలకించారు.

దక్షిణ అట్లాంటిక్ సముద్రంలోని అసెక్ ద్వీపం వద్దకు ఈ క్షిపణి ప్రయోగించారు మనకూపంలో ఉండే ఇంధనంతో నడిచే ఈ తీవ్రతర రాకెట్ కొన్ని మైళ్ళు దూరం వరకూ నక్షత్రంవలె తళతళ మెరుస్తూ దృగ్గోచరమైంది

గతరాత్రి ఆయన బస చేసిన హోటల్ (ఒక రకమైన హోటల్) బాల్కనీనుండే డాక్టర్ రాధాకృష్ణన్ ఈ దృశ్యాన్ని తిలకించారు.

ఈ క్షిపణి ప్రయోగం చక్కగా జరిగినదని ఇది "ముగ్ధులను చేసే దృశ్యమని" డాక్టరు రాధాకృష్ణన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు

సైనికదళ క్షిపణి పరీక్షా కేంద్ర ప్రాంతంలో గత రాత్రి ఆయన బసచేసారు.

రేపు ఉదయం ఆయన వాహన స్థావరాలను సందర్శించవలసి ఉన్నది. రోదసీనౌకల ప్రయాణ ఏర్పాటును అక్కడ ఆయన తిలకిసారు

అమెరికా వ్యోమగామి కూపర్ తన రోదసీ యాత్రలో తీసిన ఫోటోలు గల ఆల్బమును ప్రయోగకేంద్ర డైరెక్టర్ డాక్టర్ కర్ట్ హెచ్. డెబస్ రాష్ట్రపతికి బహూకరించారు కూపర్ రోదసీ యాత్రచేస్తూ హిమాలయాల పైన కలకత్తా ప్రాంతం పైన తీసిన ఫోటోలు కూడా ఈ ఆల్బమ్‌లో ఉన్నాయి.

మానవజాతి పురోగతి ఆశయంతోనే అమెరికా వాటిని ప్రయోగిస్తున్నదని ఆ రోదసీనౌకలపిల్ల చూస్తే తెలుస్తున్నదని డైరెక్టరు అన్నాయి.

ఈ కేంద్ర కార్యకలాపాలు మానవ జాతి అభివృద్ధికి దోహదం కాగలవని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ తమ ఆశాభావం ప్రకటించారు.

సిక్కింమహారాజ్ కుమార్ ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ జూన్ 6 (పి. టి ఐ)

సిక్కిం మహారాజ్ కుమార్ తోండూప్ నామ్‌గ్యాల్ నేడిక్కడికి వచ్చారు.

ఢిల్లీలో ఉండగా ఆయన విదేశాంగ శాఖ అధికారులతో సిక్కింలో కొత్త దివాన్ నియామకం విషయంపై చర్చ జరుపుతారు

సస్పెన్షన్ ఉత్తరువుపై చెడ్డీజగన్ అభ్యర్థనకు కోర్టునిరాకరణ

జార్జిటౌన్, జూన్ 6 (పి టి ఐ)

శాసన సభ సస్పెన్షను ఉత్తరువు రద్దుకై బ్రిటిష్ గయానా ప్రధాని డాక్టర్ చెడ్డిజగను కోర్టుద్వారా చేసిన యత్నం నిన్న విఫలమైంది.

అసెంబ్లీ అంతరంగిక వ్యవహారాలలో సుప్రీంకోర్టు జోక్యం కలిగించుకొనజాలదని ప్రధాన న్యాయమూర్తి సర్ జోసెఫ్‌లుక్ రూలింగ్ ఇచ్చారు.

స్పీకర్ శ్రీ రహమాను గజరాజ్ పట్ల అమర్యాదకరంగా ప్రవర్తించారని డాక్టర్ జగన్‌ను ఆయనపార్టీసభ్యులు మరి ముగ్గురుని గత నెల 28 వ తేది సస్పెండ్ చేయడం జరిగింది క్షమాపణ చెప్పడానికి డాక్టర్ జగన్ ఆయన సహచరులు నిరాకరించిన అనంతరం స్పీకర్ వారిని సస్పెండ్ చేసారు.

మద్రాస్ రాష్ట్రంలో పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి 50 శాతం కోత

కోయంబత్తూరు జూన్ 6 (పి టి ఐ)

మద్రాసు రాష్ట్రంలోని పారిశ్రామిక వినియోగదారులకు సరఫరాచేసే విద్యుచ్ఛక్తిలో నిన్నటినుండి 50 శాతం కోత అమలుపరచినటు పైకారా విద్యుచ్ఛక్తి వ్యవస్థ సూపరింటెండెంట్ ఇంజనీరు తెలిపారు.

జలవిద్యుచ్ఛక్తి ఉత్పాదక ప్రాంతాలలో నీటి మట్టం తగిన కారణంగా ఈ కోత అవసరమైంది ఆసుపత్రులకు రైల్వేలకు ఫ్యాక్టరీలను ఎరువుల ఫ్యాక్టరీలకు సరఫరాచేసే విద్యుచ్ఛక్తిలో కోత ఉండదని ఆయన అన్నారు

ఫ్రెంచి సోషలిస్టుపార్టీ కార్యదర్శిగా మోలె తిరిగి ఎన్నిక

పారిస్. జూన్ 6 (రాయిటర్)

మాజీ ప్రధాని గై మోలెట్ ఫ్రెంచి సోషలిస్టుపార్టీ సెక్రటరీ జనరల్‌గా నిన్న తిరిగి ఎన్నికైనారు

ఆయన 1946వ సంవత్సరం నుండి ఈ పదవి నిర్వహిస్తున్నారు.

సెంట్‌పీటర్స్ బాసిలికాలో పోప్‌జాన్ భౌతిక కాయానికి సలాంఛనంగా ఖననసంస్కారం

వాటికన్ సిటీ. జూను 6 (రాయిటర్)

సెయింట్ పీటర్ బాసిలికాలో పోప్ జాను భౌతిక కాయాన్ని నేటిరాత్రి సమాధి చేశారు

పోప్ జాన్ భౌతిక కాయానికి అంత్యక్రియలు ప్రారంభించడానికై సెయింట్ పీటర్ బాసిలికా ద్వారాలు మూసివేసారు.

ఈ ద్వారాలు మూసివేయకముందు లక్షలాది ప్రజలు పోప్ జానుకు శ్రద్ధాంజలి ఘటించారు

ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వేలాదియాత్రికులు పోప్ జానకు నేడు తొలిసారిగా శ్రద్ధాంజలి ఘటించారు.

పోప్ జాన భౌతిక కాయాన్ని కడసారిగా తిలకించడానికై 50 వేలమంది ప్రజానీకం సెయింట్ పీటర్ పియాజా వద్ద తరలివచ్చి బాసిలికాసోపానాలవద్ద గుమిగూడారు.

కార్డినల్స్ వాటికన్ రక్షకులు వెంటరాగా పోప్ జాన్ భౌతిక కాయాన్ని శవపేటికపై అమర్చి చర్చిమెట్ల వద్దకు కొనివచ్చారు చర్చి గంటల ఘంటారావధ్వానాల మధ్య ఆయన

(మిగతా 6వ పేజీలో)

రఘురామయ్యకుప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని సంజాయిషీ నోటీసు

హైదరాబాద్. జూన్ 6 ఏ యస్.యస్

తను తెలంగాణా పర్యటన సందర్భంలో పరపక్షాలు కల్పిస్తూ ఎందుకు ప్రసంగాలు చేశారో సంజాయిషీ చెప్పవలసిందిగా పి. సి. సి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య కేంద్ర రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యను కోరినట్లు నేడిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

శ్రీ రఘురామయ్య తన ప్రసంగాల్లో ఒక కులం వారిని మరో కులం వారిపై రెచ్చగొడుతూ ఉపన్యాసాలిచ్చారని తద్వారా పార్టీ క్రమశిక్షణకు భంగం కలిగించారని పి సి సి అధ్యక్షుడు "నోటీసు" లో పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

ఇరాన్ అల్లర్లలో 86 మంది మరణం

మరికొన్ని పట్టణాలలో సైనిక శాసనం అమలు: ఉద్యమ నాయకుల అరెస్టు

టెహరాన్, జూన్ 6 (రాయిటర్)

గత 24 గంటలలో ఇరాన్‌లో జరిగిన అల్లర్లలో 86 మంది చనిపోయారు. 193 మంది గాయపడ్డారని నేటి సాయంకాలం ప్రకటించిన అధికార జాబితానుబట్టి తెలుస్తున్నది.

మృతులలో ఇద్దరు టెహరాన్‌లోని వ్యాపార బజార్ ప్రాంతంలో ప్రదర్శకులపై పోలీసులు జరిపిన కాల్పులలో మరణించిన వారు ఉన్నారు ఈ కాల్పులలో 15 మంది గాయపడారు

ఇరాన్ భద్రతామండలి ప్రత్యేక సమావేశం ప్రధాని అసదులా అలమ్ అధ్యక్షతన సైనిక గవర్నర్ కార్యాలయంలో జరిగినప్పుడు ముసి ముసులు ఇంకా అల్లర్లు సాగించినట్టయితే వారిని తీవ్రంగా శిక్షించాలని నిర్ణయించారు

అల్లరి చర్యలకు దిగిన ఎవరినేగాని కాల్చి చంపవలసినదిగా పోలీసులు-సైనికులకు ఉత్తర్వులు జారి చేశారు

సైనిక ట్రిబ్యూనల్ విచారణ

ఈమత "[illegible]" నాయకులనుఅరెస్టు చేసి సైనిక కోర్టుకు విచారణకై అప్పగించినట్లు ప్రధాని అలమ్ విలేఖరులకు చెప్పారు.

దేశభద్రతకు వ్యతిరేకంగా "కుట్ర" పన్నిన అభియోగంలో వారు నేరంచేసినట్లు నిర్ధారణ అయినట్టయితే వారికి మరణదండన విధిసారన్న మాట.

కుట్రదారులు కమ్యూనికేషన్ సాధనాలను, టెలిఫోన్లు, పవర్ స్టేషన్లు, నీటి సరఫరా ఏర్పాట్లు, టెహరాన్ తదితర ప్రాంతాలలో బాలికల పాఠశాలను ధ్వంసం చేయడానికి పథకం వేసుకున్నారని ఆయన ఆరోపించారు

పూర్వపు ప్రధానితో విభేదాల కారణంగా పదవీ విరమణచేసిన మాజీ భద్రతాధికారి అమీర్ అక్బార్ గత

(మిగతా 6వ పేజీలో)

జపాన్‌లో 90 వేల మంది బొగ్గుగని కార్మికుల సమ్మె

టోక్యో జూన్ 6 (రాయిటర్)

అధిక వేతనాలు కోరుతూ జపాన్‌లోని పది పెద్దబొగ్గుగనుల కార్మికులు సుమారు 90 వేల మంది నేడు సమ్మె ప్రారంభించారు. ఈ సమ్మె 48 గంటల పాటు కొనసాగుతుంది.

9వ తేదీన శ్రీ శాస్త్రి దియోలీ సందర్శన

న్యూఢిల్లీ జూను 6 (పిటిఐ)

కేంద్ర హోమ్ మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి జూను 9వ తేదీన రాజస్థానులో చైనీస్ నిర్బంధితులను ఉంచిన దియోలీ శిబిరాన్ని సందర్శిస్తారు. అదే రోజున ఆయన కోటా వద్ద బొందిలో మాజీ నేరస్థితుల సమావేశంలో మాట్లాడుతారు.

మాంచెస్టర్ టెస్ట్‌లో తొలిరోజున వెస్ట్ ఇండీస్‌కు 244పరుగులు

మాంచెస్టర్ జూను 6 (రాయిటర్)

ఇంగ్లండ్ వెస్ట్‌ఇండీస్‌ల మధ్యజరుగుతున్న మొదటి టెస్టు మొదటి రోజున నేడు వానవల్ల వెల్తురు తక్కువగా ఉండటంవల్ల ఆట ఆపివేసే వరకి వెస్ట్‌ఇండీస్ మూడు వికెట్లనష్టానికి 244 పరుగులు చేసినది





సిగరెట్ కాల్చే మీకు మా ధన్యవాదాలు

నాణ్యత గలదని, స్వదేశీ వస్తువనే అభిమానం తోనూ మీరు మా సిగరెట్ కాల్చడం ప్రారంభించారు. ఎంత ఒత్తిడి కలిగినా, ఎందరు నిరుత్సాహ పరచినా, గర్వంతోనూ, స్థిర నిశ్చయంతోనూ మా సిగరెట్లునే సదా వాడుతూ వచ్చారు.

కృత్రిమ ప్రచారానికి మీరు వశులు కాలేదు. మన దేశంలోనే తయారయి, విదేశాలవని అపోహ కలిగించే సిగరెట్లు, ఖరీదు హెచ్చు అయినంత మాత్రాన శ్రేష్ఠమైనవి కానక్కర్లేదని మీరు గ్రహించారు. అంతే కాదు, మన దేశంలోనే నాణ్యమైన సిగరెట్లు ఉత్పత్తి చేయడానికి గల సాధన సంపత్తి — మనుషులు, ధనం, వస్తు సామగ్రులు మనకు వున్నవని తెలుసుకోగలిగారు. ఈ స్వదేశీ సిగరెట్ల మూలంగా, మనకు ఎంతో ముఖ్యమైన విదేశ మారకం పొదుపు అవుతుందని కూడా మీరు గ్రహించారు.

ఆదర్శప్రాయులైన మీ మీదా, నానాటికీ మిమ్ము అనుసరించేవారి మీదా శైశవావస్థలో వున్న స్వదేశీ సిగరెట్ పరిశ్రమ భవిష్యత్తు ఆధారపడుతుంది.

మీకు మరింత బాగా సేవ చేసి, స్వదేశీ పరిశ్రమాభివృద్ధికి తోడ్పడేటందుకు మేము బద్ధ కంకణులమై వున్నాము.

గోల్డెన్ టుబాకో కంపెనీ ప్రయివేట్ లి.
బొంబాయి-56.

భారత దేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT.61.TEL. Greens' Advtg.

పంచాంగం

శుక్రవారం
7-6-1963

శ్రీ శోభకృతు సం॥ర జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి పగలు 2-1 వరకు జ్యేష్ఠ [illegible] తెల్లవారుజామున 4-38 వరకు వర్జ్యం ఉదయము 8-8 మొదలు 10-16 వరకు శూన్యతిథి

వ్యాపారస్థులకు :- వెండి బంగారాలు తేజీ. వస్త్రముల తేజీ నూనె దినుసులు మందీ. శెనగలు-ఎర్రబియ్యం తేజీ.

రైతులకు :- మరణయోగము మూలవలన నూతన ప్రారంభములకు మంచిది కాదు

మంచి చెడులు :- ప్రయాణాలకు, డబ్బు పెట్టుబడులకు స్త్రీలతో వ్యవహరించుటకు, శుభకార్యసిద్ధియత్నములకు అధికారులను కలుసుకొనుటకు, బంధువుల కార్యాలకు, స్పెక్యులేషన్‌కు ప్రతికూలము.

అదృష్టసంఖ్యలు - 5 - 8 - 7.

ఆంధ్రభూమి

శుక్రవారం జూన్ 7. 63

"మానవుడు: ఆకలి" -టాయన్‌బీ హెచ్చరిక

ప్రపంచ ఆహార సదస్సులో ప్రొఫెసర్ ఆర్నాల్డ్ టాయన్‌బీ ప్రసంగించడానికి అవకాశం కలగడం ముదావహం. అందరూ ప్రసంగించినరీతి వేరు. ఆలోచించిన పద్ధతి వేరు. అందరు చేసిన హెచ్చరికలనే ఆయనా చేసి ఉండవచ్చు. కాని వాటికి ప్రత్యేకత ఉంది సాధికారికమైన ముద్ర ఉంది. ఆర్నాల్డ్ టాయన్‌బీ రాజకీయ నాయకుడు కాదు. కాని "వేత్త" అనే పదాన్ని వ్యర్థంగా కాక సార్థకంగా వాడితే, ఆయన కన్వయించినట్లు ప్రపంచ రాజకీయ నాయకులకెవరికీ అన్వయించదు. అనన్యమైన "వేత్త" ఆయన. దేనిలోనో ఈ భూమిపై మానవుడు ప్రభవించిన నాటి నుండి నేటి వరకూ మానవ చరిత్రను, నాగరికతలను. కూలంకషంగా పరిశోధించి సమ్యక్ దృష్టితో బృహద్గ్రంథాన్ని రచించిన మహా మనీషి టాయన్‌బీ ఇతిహాసపు చీకటి కోణాలన్నింటినీ విజ్ఞాన దీపంతో శ్రద్ధగా పరిశీలించారు ఇప్పటికి యిరవై నాగరికతలు కాలగర్భంలో ఎలా కలిసిపోయాయో విపులీకరించారు. అందువల్ల మానవుడి భవిష్యత్తును ఆయన ద్రష్టవలె చూడగలరు

మొన్న ప్రసంగంలో ఆయన చేసిన హెచ్చరికలు ప్రపంచ దేశాల పాలకులందరూ శ్రద్ధగా ఆలోచించి తమ విధానాలను మార్చుకుంటేగాని మానవ జాతికి ముక్తి లేదు తిండి లేనిదే మానవుడు జీవించలేడు అందువల్ల "తిండి" సరఫరాను ఉత్పత్తిని మించిన రాజకీయాలేముంటాయి? కాని ప్రపంచ దేశాలపాలకులు సరిగ్గా దానినే విస్మరించి రకరకాలతో ఆయుధాలు పెంచుతున్నారు; వెనుకబడిన దేశాలు జనాభాను పెంచుతున్నాయి రెండింటివల్లా మానవజాతి [illegible] ఆ సంగతినే టాయన్‌బీ హెచ్చరించారు.

టాయన్‌బీ చెప్పినఅంశాలు సుదూర ఆదర్శాలనీ అందరికీ తెలిసిన వేననీ పెదవి విరిచి ఊరుకోవడం మానసిక దౌర్బల్యాన్ని సూచిస్తుంది ప్రాజ్ఞతను మించిన ఆదర్శమేముంది? వాస్తవికతను గురించి తదనుగుణంగా నడుచుకోవడంకన్న ప్రాజ్ఞత ఏముంది? టాయన్‌బీ అంతే చెప్పారు ఒకటి: ప్రపంచ జనాభా పెరుగుదల ప్రమాద స్థితికి వచ్చింది తక్షణం మరిక ఒకపాతికేళ్ల [illegible] తప్పదు "సైన్సు" సహాయంతో ఆహారోత్పత్తిని పెంచవచ్చును. కాని ఎంతవరకూ? పెంచగల్గడానికి కూడా ఒక అవధి ఉంటుంది. అనంతంగా పెంచలేము. అంచేత యీ భూమి మీద "మానవకోటికి చెందిన భార్యలూ, భర్తలూ ఇచ్ఛికంగా తమ సంతానాన్ని తగ్గిస్తే కాని సమస్య పరిష్కారం కాదు" అన్నారు టాయన్‌బీ

ఆహారోత్పత్తి పెంచడానికి ఒక పరిమితి ఉందని హెచ్చరించగల్గిన టాయన్‌బీ ఒక్కరే. హాస్యాస్పదంగా అనాలోచితంగా, ఉపన్యసించడం రాజకీయ నాయకులకలవాటు కనుక ఆహారాన్ని అనంతంగా ఉత్పత్తి చేయవచ్చునంటారు. ప్రపంచంలో సేద్యయోగ్యమైన భూమి విస్తీర్ణాన్ని లెక్క వేసి, వైజ్ఞానిక సాంకేతిక సాధనాల ద్వారా ఒక ఎకరం మీద ఎంత పండించవచ్చునో అంచనా వేసి-పాలూ గుడ్లూ వగైరాలను ఎంత అధికంగా ఉత్పత్తి చేయడానికి వీలున్నదో ఊహించి "అబ్బో! ఏం ఫర్వాలేదు" అంటారు వాళ్ళ కాకిలెక్కలు ఊహాగణితంలాంటివి. అరడుగుల ఎత్తూ అరవై అడుగుల పొడుగూ ఉండే గోడను వంద మంది ఒక రోజులో కడితే సుమారు తొంభై వేల మంది ఒక సెకండులో కట్టగలరని గణితం రుజువు చేస్తుంది! కాని-యథార్థంలో అది సాధ్యమా?

ఆ విషయాన్నే సూటిగా చెప్పారు టాయన్‌బీ భూగోళం మీద ఉన్న నేల విస్తీర్ణాన్ని పోను పోను చిన్న చిన్న ప్రదేశాలుగా విభజించి వాటిని స్వతంత్ర దేశాలుగా ప్రకటించడం వల్ల. వాటి సంఖ్య నానాటికీ ఎక్కువై యాంత్రిక, సాంకేతిక విజ్ఞాన ప్రయోజనం అందరికీ అందకుండా విఫలమవుతున్నదన్నారు. విభజన యిలాగే కొనసాగుతూ పోతే "సైన్సు" చివరకు నిష్ప్రయోజనం అవుతుంది. ఒక్కొక్క దేశం తనకు తోచిన సంకుచిత స్వార్థ, విధానాలవలంబించి ఆహారోత్పత్తి చేసే-చివరకు మొత్తం మానవ కోటికి ముప్పు రాక తప్పదన్నారు.

టాయన్‌బీయింకొక దృష్టాంతాన్ని తీసుకుని సమన్వయ వివరించారు ఇండియా-చైనా దేశాలు తమ ఉత్పత్తి వనరులనూ, సంపదనూ, ఆయుధాల కోసం వెచ్చించి యుద్ధానికి తలపడి చిన్న చిన్న ప్రాంతాల కోసం పోట్లాడుకుంటున్నాయి. ఉన్నత, విశాల దృష్టి నుండి చూస్తే అది నిజమే కాని అదే పని అమెరికా చేస్తున్నది: రష్యా చేస్తున్నది ప్రపంచ రాజ్యాలన్నీ చేస్తున్న పనే అది సంపూర్ణ నిరాయుధీకరణ జరిగే వరకూ ప్రపంచానికి యీ దుస్థితి తప్పదు. రాజకీయ సంక్షోభాలకు అతీతమైన చరిత్రకారుడి దూరదృష్టితో టాయన్‌బీ మాటాడారు.

అంతర్జాతీయ రాజకీయాల పోకడలను మార్చగలిగే శక్తి మనకు లేదు. కనీసం స్వదేశ విషయంలోనైనా మేలుకుని అవసరమైన చర్యలను పాలకవర్గం తీసుకోవలసిఉంది. అధికాహారోత్పత్తికి అనుసరించిన విధానాలు ఎంతవరకూ సఫలం కాలేదు; ఇదేమార్గంలో నడిస్తే సఫలమవుతాయనే హామీ కూడా లేదు చిరకాలం విదేశ సహాయం మీద ఆధారపడలేము. సహాయం ఆగిపోయే సమయం ఒకనాటికైనా వస్తుంది అప్పుడేం చెయ్యాలి? అంచేత అధికాహారోత్పత్తీ కుటుంబ నియంత్రణా-యీ రెండూ అత్యంత ప్రముఖ సమస్యలుగా తీసుకుని పాలకవర్గం కృషి చేయాలిగాని, తీరుబాటుగా పథకాలు అమలులో పెట్టడానికి యత్నించి లాభం లేదు. తిండి కరువు అనేది తీవ్రరూపం దాలిస్తే రాజకీయ సిద్ధాంతాలను పథకాలను అన్నింటినీ తారుమారు చేస్తుంది ప్రొఫెసర్ టాయన్‌బీ హెచ్చరిక మన దేశానికి పూర్తిగా వర్తిస్తుంది.

వినాయకుడి వీణ

మనది ప్రపంచంలోకెల్లా పెద్ద "ప్రజాస్వామ్య"మని విబుధవరులు అంటూంటారు డాక్టర్ రాధాకృష్ణన్ మొన్న ప్రెసిడెంట్ కెన్నెడీని కలుసుకున్నప్పుడు సంస్వరం అలాంటి మాటతోనే [illegible] ప్రపంచంలో ఎలా మనం "పెద్ద" ప్రజాస్వామికమైతే "గొప్ప" ప్రజాస్వామికం అమెరికా అవిధంగా అనన్యమైన స్థానం మనం అప్రయత్నంగా సంపాదించాము ఐతే ఆ ఘనత పాలకవర్గానికి అంటగట్టడానికి వీలులేదు ఆ గొప్పతనం సృష్టించింది దేశం యొక్క విశాలజనాభా ఉందంటే అంతా దేవుడిదయ దేవుడు అధికంగా ఇచ్చాడు కాబట్టి జనాభా తామరతంపరగా పెరుగుతున్నది

* * *

అంత "పెద్ద" ప్రజాస్వామ్యంలో కాబట్టే కాబోలు మనకు రాజకీయపార్టీలు కూడా సమృద్ధిగా ఉన్నాయి విజ్ఞానికి ఒక్కొక్క నాయకుడు ఒక్కొక్క పార్టీ అనకోవచ్చు కాంగ్రెసుపార్టీని వదిలివేద్దాము దానికి డెబ్బై సంవత్సరాల చరిత ఉంది దేశ స్వాతంత్ర్యం సంపాదించిందన్న కీర్తి ఉంది విజయమ్మువల్ల వచ్చిన పలుకుబడి ఉంది అధికారంమూలంగా డబ్బుంది. అలాగే కమ్యూనిస్టు పార్టీ సంగతి వదిలేదాము అంతర్జాతీయ కమ్యూనిజానికి అదొక శాఖ [illegible] కదిలించే మెదళ్లు మాస్కోలోనూ పెకింగ్‌లోనూ ఉన్నాయి గురువిందగింజ తనమచ్చను చూసుకోలేదన్నట్టు, అంతర్జాతీయ గుత్తాధికారాలకు ఇండియా కాంగ్రెసే ప్రతినిధిగా ప్రవర్తించే మన కమ్యూనిస్టులు విదేశాలవారి గుత్తపెట్టుబడి కంపెనీలను విమర్శిస్తారు అంతర్జాతీయ మూకంపెనీలున్నట్టే అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ అనే కంపెనీ ఉంది. రెండింటికి ఇక్కడ బ్రాంచీలున్నాయి రెండింటికీ ఆదేశాలు, ఉత్తరువులు విదేశాలనుండే వస్తాయి. ఆ సంగతి కప్పిపెట్టడానికి కమ్యూనిస్టుపార్టీ ధర్మపన్నాలు పలుకుతుంది

* * *

ఆ రెండు పార్టీలను మినహాయిస్తే చిల్లర పార్టీలు దేశంలో డజన్లకొద్దీ ఉన్నాయి అనేకాక ప్రతి పార్టీకీ చెదరిన రాజకీయ నాయకులున్నారు ఆచార్య కృపలానీ జయప్రకాశ్ నారాయణ అలాంటి నాయకులు రాజాజీస్వతంత్ర పార్టీ సారథి డాక్టర్ లోహియా అశోక మెహతా గారలు [illegible] అన్నట్టు రెండు రకాల సోషలిస్టు పార్టీలకు నాయకులు ఇంకా ఎందరో పెద్దలున్నారు వ్యక్తిగతంగా అందరూ గొప్పవాళ్ళు పైగా ఒకజీవితకాలాన్ని కాంగ్రెసులోగడిపి దేశం కోసం ఎంతో త్యాగం చేసిన వాళ్ళు పదవుల కోసం వ్యక్తిత్వాన్ని [illegible] తయారవడం వారికి చేతకాలేదు అందుకే వాళ్లు కాంగ్రెసునుండి బయటకు వచ్చేశారు మరి అమ్ముడుపోయారూ మహారాజులూ బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు నమ్మిన బంటుగా ప్రవర్తించినవారి భూస్వాములూ వగైరా అదృష్టవంతులు కాంగ్రెసులో చేరిపోయి పదవులు సంపాదించారు.

* * *

ఆ సంగతటుంచుదాము ప్రత్యేకంగా ప్రతిపక్ష పార్టీలు పెట్టుకున్న హేమాహేమీల సంగతేమిటి? అన్నీ వేర్వేరు పార్టీలేమిటో? అందరూ కలిసి సంఘటితమై ఒకే ప్రతిపక్షంగా వ్యవహరించరాదా అనే విసుగు ప్రజలకెప్పుడూ కలుగుతున్నది కాని ఆ నాయకులలో ఉన్న దౌర్బల్యమే అది కాంగ్రెసును వ్యతిరేకించడమనే సమాన ధర్మం మినహాయిస్తే-వాళ్లంతా ఒక్కరికొకరు చుక్కెదురు ఈ మధ్య అమ్రోహా, ఫరూకాబాద్ రాజకోట ఎన్నికలలో కాంగ్రెసు ఘోరపరాజయం చెందేసరికి ప్రతిపక్ష నాయకులలో క్షణమాత్రం మెరుపువలె కొత్త ఆశలు చిగురించాయి ఒక నిజ కార్యక్రమంపై ఒడంబడిక కుదుర్చుకుని సమైక్యమై కాంగ్రెసును ఎదిరించడం అవశ్యమనే ఉత్సాహం వాళ్లలో కలిగింది ఆచార్య కృపలానీ గారు అట్టి మూర్తాల కార్యక్రమం తయారు చేశారు తయారైతే చేశారు గాని అమోదించే వారుండొద్దు? తక్కిన వాళ్లకు అది అంగీకారయోగ్యంగా లేదు.

* * *

పదిహేనేళ్ళ అధికారం నిర్విరామంగా తరవాత కాంగ్రెసు పార్టీ నైతికంగా పతనం చెందడాన్ని అందరూ [illegible] అధికారం మానవుడి నైతిక [illegible] గొడుతుంది అదీకాక నేటి కాంగ్రెసు అనేది సంఘటితమైన ఒక రాజకీయ పార్టీ కాదు అధిష్ఠానవర్గం అనిపించుకుంటున్న పెద్దలు ఒక కార్యక్రమాన్ని రూపొందించి తయారుచేశారు గాని వాటికోసం కాంగ్రెసులో చేరిన అనుయాయులెవరూ లేరు పదవీతృష్ణ మినహా సమానలక్ష్యాలేవీ కాంగ్రెసువారికెవరికీ లేవు అందులో స్వతంత్ర పార్టీ వాళ్లు అనదగ్గ ఛాందసులు కమ్యూనిస్టులు వచ్చి కులతత్వ వాదులు మతదురహంకారులు - అందరూ ఉన్నారు (మిగతా 8 వ కాలంలో)

విపులాచపృథ్వీ

మామూలుగ వేదాంతులు మతాధిపతులు ఎంత సేపూ పరం కోసం ఇహాన్ని బలిచేస్తారనే అపవాదు ముమ్మరంగా ఉంది అయితే మహనీయులైన వారు ఏ యుగంలోనూ అలా చేసినట్లు కనబడదు ఇహాన్ని పూర్తిగా విసర్జించమని కాని విస్మరించమని కాని చెప్పలేదు. విశృంఖలతకు లోబడిన వారిని నిర్మలత తోను నిర్మోహం తోను బ్రతికి చుట్టూరా ఉన్న పదిమందినీ బ్రతకనీయమనే బోధించారు.

మతాల పేర్లు వేరు కావచ్చు కాని వాటి ఆశయాలు ఒకటే వేదాంతం మతం అనగానే రోగాలు భోగాలు గుర్తురావనవసరం లేదు సన్యాసం [illegible] అంతకంటే కళ్ళకు కట్టనవసరం లేదు మంత్ర తంత్రాలు అసలే అవసరం లేదు కమ్యూనిజం మతాన్ని వీటన్నిటితో జోడించి నల్లమందు అనే బిరుదు నిచ్చింది అందుకనే చైనా కమ్యూనిస్టు సోదరులు యీ మత సంబంధమైన నల్లమందు పట్ల అత్యంత జాగరూకతవహిస్తున్నారు పాపం వారినేమీ తప్పుపట్టలేం ఈ విషయంలో తరతరాలుగ నల్లమందు సేవకలవాటుపడ్డ చైనా సోదరుల విషయంలో అనుభవం శ్రద్ధ నేటి చైనా పెద్దలు తీసుకోవాల్సిందే మరి నల్లమందు అసలుది అయితే నేమి నల్లమందు లాటి మత సంబంధమైన భావన అయితేనేమి మొన్న మొన్నటి వరకూ రష్యా పెద్దలు మాత్రం అలా అనలేదా? క్రుశ్చేవ్ పుణ్యమాని అనిముఖానికున్న నల్లమందు బిరుదాన్ని ఇప్పుడు ఖాతరు చేయడం లేదు గాని కమ్యూనిజాన్ని సంపాయించి కాదా ఏమిటి చైనా వారు కొని తెచ్చుకున్నది? అయితే తెచ్చుకున్నదాన్ని అచ్చుకున్నట్టుండుగుబోదుగులు లేకుండ పెట్టుకున్నారు [illegible] రష్యావారు కొద్దికొద్దిగా [illegible] వస్తున్నారు తమ ఆశయాలను [illegible] రష్యా వాడు [illegible] గ్రహించగలిగారు [illegible] ఇవి గుర్తించారు. అందుకనే మిగతా ప్రపంచ సంబంధ బాంధవ్యాలను పెంపొందించుకుంటున్నారు. వైరం [illegible] వినాశనం చేసే అణ్వాయుధాలపట్ల [illegible] శాంతియుత సహజీవనపంథానే ముఖ్యంగా భావిస్తున్నారు. [illegible] మతాధిపతి పోప్ జాన్‌కు క్రుశ్చేవ్ తన సంతాపం తెలిపారంటే దానినిబట్టే మనం అర్థం చేసుకోవచ్చు రష్యన్ కమ్యూనిజం ఎంతగా విశాల పడుతోందో.

మనిషిలాంటిదే సంస్థానూ మనిషి మనసుతో పాటు సంస్థలూ విస్తృత పడకపోతే పురోభివృద్ధి లేదు ఏనాడో మంచిదనుకుని పెట్టుకున్న నియమాలు మనుషులు పెరుగుతున్న కొద్దీ ఇరుకవుతాయి. పెరుగుదలకు అనుగుణంగా ఆ నియమాలూ, సిద్ధాంతాలూ సడలి విస్తృతపడాలి అలా జరిగినప్పుడే అది సహజత్వాన్ని పోగొట్టుకోకుండ నిలబడగలుగుతుంది ఈ విషయాన్ని గుర్తించగలిగారు కనుకనే నేటి రష్యా అధినేతలు శాంతియుత సహజీవనానికి మొగ్గు చూపుతున్నారు అలా చూపుతున్నారు కనుకనే ప్రపంచ శాంతికోసం కలవరించిన పోప్ జాన్ పోప్ మరణంపట్ల భారంత సంతాపాన్ని వెలిబుచ్చగలిగారు

ఈ పట్టున చైనా అధినేతలు గుర్తించలేదు కనుకనే తమ మామూలు ధోరణిలో క్రుశ్చేవ్‌ను ఎగతాళి చేయడానికి వెనుదీయలేదు మహా తొందరపడిపోయారు మరి కమ్యూనిస్టులలో పోప్ జాన్ మరణంపట్ల సంతాప సూచకంగా జెండాలను సగంవరకు దించాలని ఏ తరువాత జారీచేశారంట ప్రభుత్వంవారు? పాపం చైనా వారికంత అవసరం ఏమివచ్చింది తమ వాళ్ళు అనుకున్న వాళ్ళే తమ కయిష్టమైన పనులు చేస్తుంటే ఏమి చేయలేక ఊరికే ఉక్రోష పడిపోవలసి వస్తోంది గదా పాపం?

మారణాయుధాలను పరిత్యజించమని పదేపదే వివిధ అగ్రరాజ్యాధినేతలకు విజ్ఞప్తులు చేసిన పోప్ జాను ప్రపంచ శాంతిని ప్రగాఢంగా కాంక్షించిన పోప్ జాన్ మరణంపట్ల [illegible] తెలియజేస్తుంటే వారిని మారణాయుధాలను ఇంతకు రెండింతలుగా పదిలపరచుకుంటున్న చైనా శాంతికి బదులు యుద్ధాన్ని ప్రజ్వలింపజేస్తున్న చైనా ఎగతాళి చేయక మరేం చేస్తుంది? — రమాదేవి)

కలకత్తాలో బంగారం కంట్రోల్ ఇన్‌స్పెక్టరుపై దౌర్జన్యం

కలకత్తా జూన్ 6 (పి టి ఐ)

బంగారం కంట్రోల్ ఆఫీసుకు చెందిన ఇన్‌స్పెక్టరు ఇచట వెండిబంగారు దుకాణాలను నిన్న మధ్యాహ్నం సోదా చేస్తూ ఉండగా సుమారు 250 మంది ఆయనపై దాడి చేసారు.

బంగారం కంట్రోల్ అధికారులు దుకాణాలలో ఒకసారి సోదా చేస్తుండగా అకస్మాత్తుగా 250 మంది అక్కడ చేరి ఇన్‌స్పెక్టరుపై దౌర్జన్యానికి తలపడి చేయి చేసుకున్నారని పోలీసులు తెలిపారు.

తన గుర్తింపు కార్డుతో సహా గడియారం ఈ గుంపులో ఎవరో కొట్టేసారని ఇన్‌స్పెక్టరు తెలిపారు

పోలీసులు వచ్చి జోక్యం కలగజేసుకోగానే ఈ గుంపు చెదిరిపోయింది [illegible] అరెస్టు చేశారు.

కెనడాలో అమెరికా అణ్వస్త్రాల ఏర్పాటు సమస్య

ఎట్టి ఒప్పందం జరగలేదని ప్రధాని పియర్సన్ స్పష్టీకరణ

అట్టావా, జూను 6 (ఎ యఫ్ పి)

అమెరికా అణ్వస్త్రాలను కెనడాలో ఉంచడానికి అంగీకరించినట్టు ఎట్టి వ్రాతకోతలు జరగలేదని కెనడా ప్రధాని లెస్టర్ పియర్సను నిన్న కామన్సు సభలో చెప్పారు.

[illegible] ప్రశ్నకు పియర్సను జవాబు చెబుతూ అట్టి చర్యను నాటి ప్రధాని జాను డిఫెన్‌బేకర్ పరోక్షంగా అంగీకరించారని అన్నారు.

బొకారో ఫ్యాక్టరీకి అమెరికా సహాయంపై త్వరలోనే నిర్ణయం

కేంద్రమంత్రి శ్రీసుబ్రహ్మణ్యం ఆశాభావం

న్యూఢిల్లీ జూను 6 (పి టి ఐ)

బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణంలో సహాయంచేసే విషయంపై అమెరికా త్వరగా వాగ్దానంచేస్తే ఇండియా హర్షిస్తుందని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడు ఇక్కడ అన్నారు ఒకసారి వాగ్దానం చేస్తే వివరాలను ఆ తరువాత చర్చించవచ్చునని సంపూర్తికరమైన నిర్ణయం [illegible] రావచ్చునని ఆయన అన్నారు.

పిలడెల్ఫియా సన్మానం

(1 వ పేజీ తరువాయి)

పోస్తే అసలు మానవజాతి అనేదే నామరూపాలు లేకుండా అంతరించిపోతుంది" అని అయన అన్నారు.

రాయిటరు వార్తాసంస్థ ఇంకా ఇలా తెలుపుతోంది

డాక్టర్ రాధాకృష్ణన్ ఫిలడెల్ఫియా నగరంలో మూడుగంటలసేపు మాత్రమే గడిపారు. సిటీహాల్‌లో జరిగిన ప్రత్యేక సభలో నగర మేయర్ రాష్ట్రపతిని తమ నగర గౌరవ పౌరుడుగా పేర్కొన్నారు. ఆ మీదట సకల లాంఛనాలతో ఊరేగింపుతో ఆయన పురవీధుల గుండా యూనివర్సిటీ భవనానికి కొనిపోయారు. యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ప్రకటించిన పిమ్మట విమానంలో ఆయన కేప్ కానవెరాల్‌కు వెళ్ళారు.

వాషింగ్టనులో ప్రెసిడెంట్ కెన్నెడీతో తాను జరిపిన చర్చలు "పూర్తిగా సంతృప్తికరం" అని ఇక్కడ విలేకరులతో మాటాడుతూ రాష్ట్రపతి అన్నారు

ఫ్లారిడా చేరిక

కోకోబీచ్ (ఫ్లారిడా): రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న రాత్రి ఇక్కడికి వచ్చారు నేడాయన కేప్ కానెవెరాల్‌లోని అంతరిక్ష పరిశోధనా కేంద్రాన్ని సందర్శించి మధ్యాహ్నం ఇక్కడ నుండి డెన్వర్‌కు వెడతారు

బర్మింగ్‌హామ్ జూన్ 6 (రాయిటర్)

అలబామా విశ్వవిద్యాలయంలో నీగ్రోలు ప్రవేశించే విషయంలో గవర్నర్ జోక్యం కలగ చేసుకోరాదని నిషేధిస్తూ ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి నిన్న ఇంజక్షన్ ఉత్తర్వు జారీ చేసారు

హెరాల్డ్ విల్సన్ ప్రధాని అయితే బ్రిటన్‌తో తెగతెంపులు

దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి బెదరింపు

కేప్‌టౌన్ జూను 6 (రాయిటర్)

హెరాల్డ్ విల్సన్ బ్రిటను ప్రధాని కాగలగడం నమ్మశక్యంకాని విషయమని దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి ఎరిక్ లౌ గత రాత్రి అసెంబ్లీ సమావేశంలో అన్నారు

"అట్టి పరిస్థితి దేవుడే రక్షించాలి అని మాత్రమే బ్రిటనుతో మన సంబంధాలకు [illegible] వరకు నేను చెబుతాను" అని ఆయన వ్యాఖ్యానించారు.

విదేశ వ్యవహారాల చర్చ సందర్భంలో లౌ మాటాడుతూ విల్సను [illegible] ఆలోచనలలో నిగూఢంగా ఉన్న ప్రమాదాలను గుర్తించ కలిగిన వ్యక్తులు లేబర్ పార్టీలో ఉన్నారని భావించడానికి కారణాలు లేవని అన్నారు

దక్షిణాఫ్రికా సరుకుల్ని బహిష్కరించాలని బ్రిటను [illegible] కోరిన పక్షంలో ప్రతీకారంగా దక్షిణాఫ్రికా ఎట్టి చర్యలు [illegible] చెప్పారు

బ్రిటను నుండి దిగుమతి చేసుకుంటున్న సరుకులను దక్షిణాఫ్రికా ఎగుమతి చేయడానికి ఎదురుచూస్తున్న ఇతర దేశాలనుండి తాము పొందగలమన్న విషయాన్ని బ్రిటన్ గుర్తించాలని ఆయన చెప్పారు

లండను మార్కెట్లలో బంగారం అమ్మకాన్ని దక్షిణాఫ్రికా విరమించిన పక్షంలో బ్రిటిష్ ఇతర స్టెర్లింగ్ ప్రాంతంలో "అత్యంత తీవ్ర" పరిణామాలు సంభవించగలవని అన్నారు

వర్ధమాన దేశాలకు సహాయం విషయం ప్రస్తావించి తమ జాతీయ [illegible] దక్షిణాఫ్రికాపై "దురాక్రమణకు" వినియోగించరాదని షరతు చేసి ఆఫ్రికా దేశాలకు దక్షిణాఫ్రికా సహాయం చేయడానికి తాము వ్యతిరేకించని చెప్పారు

విజయవాడలో నేడే రాష్ట్రహిందీ ప్రచారక మండలి సమావేశం

విజయవాడ జూన్ 6

ఆంధ్ర ప్రదేశ్ హిందీ ప్రచారక మండలి కార్యనిర్వాహక వర్గ సభ్యులు జిల్లా మండలుల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం నేడు సాయంత్రం గం 5కు, దక్షిణభారత హిందీ ప్రచార సభ విజయవాడ ఆంధ్ర శాఖాకార్యాలయంలో జరుగుతుంది.

సెకండరీ హయ్యర్ సెకండరీ స్కూళ్ళలో హిందీ బోధన, హిందీ సమస్యలను గురించి, ఆంధ్ర ప్రభుత్వం వద్దకు రాయబారం పెళ్ళటాన్ని గురించి చర్చించి యీ సమావేశంలో నిర్ణయిస్తారు.

వచ్చేనెల 21, 22 తేదీలలో రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణ గారి అధ్యక్షత క్రింద జరిగే దక్షిణ భారత హిందీ ప్రచార సభ (ఆంధ్ర) జయంతి మహోత్సవముతో పాటు హిందీ ప్రచారక సమ్మేళనం జరుపుటకు చేయవలసిన ఏర్పాటులను గురించి యీ సమావేశంలో చర్చిస్తారు.

పశ్చిమబెంగాల్‌లో బియ్యపు కొరత

రాష్ట్ర ముఖ్యమంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 6

ఒరిస్సానుండి బియ్యపు సరఫరాను అకస్మాత్తుగా ఆపివేయటంవల్ల పశ్చిమ బెంగాల్ తీవ్ర పరిస్థితిని ఎదుర్కొనవలసివచ్చిందని యిక్కడ శ్రీ పి సి సేన్ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి నేటిదినం అన్నారు

ఈ విషయాన్నిగురించి శ్రీ ఎ ఎ థామస్ కేంద్ర ఆహారశాఖ డిప్యూటీ మంత్రితో యిదివరకే సమగ్రమైన చర్చలు జరిపినట్టు శ్రీ సేను తెలిపారు.

శ్రీ సేను రేపటిదినం ప్రధానిని కలుసుకొన్నప్పుడు కూడా యీ విషయం ఆయనతో ప్రస్తావిస్తారు

ఒరిస్సా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు 1930 వ సంవత్సరంనుండి ఒకే బియ్యపు మండలానికి చెందినప్పటికీ క్రిందటి సంవత్సరం ఒరిస్సా ప్రభుత్వం పశ్చిమ బెంగాల్‌కు బియ్యం ఎగుమతిని నిషేధించింది ఈ నిషేధం విధించటానికి పూర్వం ఒరిస్సా ప్రభుత్వం యీ సంవత్సరం ఒక లక్షటన్నులు పైబడి బియ్యం ఎగుమతి చేసింది. క్రిందటి సంవత్సరం మొత్తంమీద మూడు లక్షల టన్నులు బియ్యం ఎగుమతి అయింది

మధ్యప్రదేశ్‌లో వ్యవసాయకార్యక్రమనికి ప్రాధాన్యం

భోపాల్ జూను 6
(పి. టి. ఐ)

తృతీయ ప్రణాళికలోని మూడవ సంవత్సరంలో వ్యవసాయోత్పత్తి కేటాయింపును ఏడు కోట్లనుండి ఎనిమిదిన్నర కోట్లరూపాయలవరకూ పెంచడానికి మధ్యప్రదేశ్ నిర్ణయించినటు కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టరు రామ్‌సుభాగ్ సింగ్ నేడు ఇక్కడ తెలిపారు,

ఆహారసమస్యా పరిష్కారానికి పెకింగ్ వింతపద్ధతులు

బాంగ్‌కాక్ పత్రిక తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ జూన్ 6

"ది బాంగ్‌కాక్ డెయిలీ న్యూస్ డైజెస్ట్" "ఆ పత్రిక సంపాదకీయంలో" చైనాలో ఆహారసమస్యను గురించీ ఈ సమస్యా పరిష్కారానికి చైనా అనుసరించే [illegible] పద్ధతుల గురించీ విమర్శించింది ఈ సంపాదకీయంలో కొన్ని సంవత్సరాల క్రిందట బర్మాలో అధికారపర్యటన సందర్భంగా చౌఎన్‌లై ఒక పత్రికా రచయితతో అన్న మాటలు ఉదహరించింది:

అందులో ఇలా ఉన్నది.

"అయిదారు సంవత్సరాల క్రిందట చైనా ప్రధాని చౌఎన్‌లై అధికారికంగా బర్మా సందర్శించిన సందర్భంలో ఆయన జరిపిన పత్రికా విలేఖరుల గోష్ఠికి థాయ్‌లాండ్‌కు చెందిన ఒక పత్రికా రచయిత హాజరు కావడం సంభవించింది గోష్ఠికి హాజరైన విలేఖరులలో థాయ్‌లాండు నుంచి వచ్చిన పత్రికా రచయిత ఉన్నట్లు తెలుసుకొని చౌఎన్‌లై ఆయనతో ఇంటర్వ్యూ జరిపారు ఈ ఇంటర్వ్యూలో ఆయన్ను చౌఎన్‌లై అడిగిన మొట్టమొదటి ప్రశ్న ఇది "చైనా వారికీ థాయ్‌లాండ్ ప్రజలకు దేనికింత ద్వేషం?"

ఈ ప్రశ్నకు వెంటనే మాటగా సమాధానం ఇస్తూ థాయ్ పత్రికా రచయిత థాయ్‌లాండ్ ప్రజలు చైనీయుల పట్ల కొన్ని శతాబ్దాల క్రితం స్నేహపూర్వకంగా దయగా చూస్తూవున్నప్పుడు ఎటువంటి వైఖరి అవలంబించారో ఇప్పుడుకూడా అటువంటి వైఖరే అవలంబిస్తున్నారని అయితే పెకింగ్ జరిపిన మూక ఉమ్మడి హత్యలను గురించి పరంపరగా అనేకవార్తలు అందడంతో ప్రస్తుత చైనా ప్రభుత్వ విధానం అంటే థాయ్ ప్రజలు [illegible] అన్నారు. ఇందుకు చౌ ఎన్-లై [illegible] అవసరం కేదీ అటువంటి [illegible] "దగ్గా" [illegible] తప్పలేదని. అయినా చైనా ప్రభుత్వంపట్ల థాయ్ ప్రజలకు సానుభూతి ఉండాలని తాను ఆశిస్తున్నానని అన్నారు

ఆ "అవసరాన్ని" గురించి ప్రస్తావిస్తూ చైనా ప్రధాని చైనా జనాభా సంవత్సరానికి 10 మిలియనుల చొప్పున పెరిగిపోతున్నదని జనాభా పెరుగుదల మూలంగా చైనాలో తీవ్ర ఆహార సమస్య ఏర్పడిందని, ప్రజలకు చాలినంత ఆహారం పండించడం అసాధ్యమైందని పేర్కొన్నారు

అందువల్ల కమ్యూనిస్టు ప్రభుత్వానికి ప్రత్యేక విధానం అవలంబించిన వారిని అందరిని పెకింగ్ ప్రభుత్వం మట్టుపెట్ట వలసి వచ్చిందట

ఆహార పరిష్కారానికే హత్యలు

పై ఇంటర్వ్యూబట్టి అసలు పరిస్థితి ఎంత దుర్భరమైనదో ఊహించవచ్చు. పెకింగ్ ప్రభుత్వం చైనా ప్రజలను కేవలం అవసరం కొద్దీ చంపలేదు పెకింగ్ కావాలనే ఈ దుర్మార్గం చేసింది ఇంతటి ఘోరం చెయ్యడానికి ఆ ప్రభుత్వం చూపే కారణం "ప్రజలను పోషించడానికి చాలినంత ఆహారం లేకపోవడం ఎంత హాస్యాస్పదమైన కారణం ఇదికూడా? [illegible] చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కూడా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలన్నీ పూర్తిగా దెబ్బతినిపోయిన విషయం అందరికీ తెలిసిందే.

ఈ విధంగా జనాభా తగ్గిస్తే ఆహారం కొరత తగ్గుతుందని పెకింగ్ పెద్దలు అభిప్రాయపడుతున్నారని స్పష్టమవుతోంది జనాభా పెరుగుదల సమస్యా పరిష్కారానికి వారు అనుసరించే అనేక పద్ధతులలో "యుద్ధం" ఒకటి ఈ పద్ధతి అనుసరించడానికి పెకింగ్ ప్రభుత్వం ఏమాత్రం వెనకాడదు అయితే వారు పెద్ద యుద్ధానికి దిగరు అపజయం వచ్చి నిరంకుశంగా నిలవడానికి తమకు రాజ్యమే లేకుండా పోతుందేమోనన్న భయంతో పెకింగ్ నాయకులు పెద్ద యుద్ధం రానీయరు.

కమ్యూనిస్టు పాలనతో ఇంతటి అన్యాయానికి పాలవుతున్న దురదృష్టవంతులైన చైనా ప్రజలపట్ల నిజంగానే జాలి కలుగుతున్నది. వారికి ఎక్కడైనా స్వతంత్ర దేశంతో నివసించే అదృష్టం కలిగితే ఇప్పుడు వారు ఎదుర్కొంటున్న సమస్యా పరిష్కారం సాధ్యం కాకపోదు.

ఒరిస్సా నదీలోయల అభివృద్ధికి దశవర్ష ప్రణాళిక

శ్రీ పట్నాయక్ సూచన

భువనేశ్వర్, జూను 6 పి టి ఐ

ఒరిస్సాలోని నదీ పరీవాహకపు దేశాల సుసంఘటిత అభివృద్ధి కొరకు ఒరిస్సా ప్రభుత్వం రు 1 [illegible] కోట్లు వెచ్చించటానికి అంచనా వేసి దశవర్ష ప్రణాళికను తయారుచేసింది. మహానదీ అడంగానిర్మాణంచేసేటప్పుడు [illegible] గనియ ప్రాజెక్టుకు 886 కోట్లు వెచ్చించ ఏర్పాటుచేశారు.

ఒరిస్సా గవర్నర్ వి ఎన్ ఖోస్లా యీ ప్రణాళికను రూపొందించారని రాష్ట్రప్రభుత్వం దీనిని ఆమోదించిందని డాక్టర్ బి పట్నాయక్ ఒరిస్సా ముఖ్యమంత్రి నేటిదినం పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు

ప్లానింగ్ కమిషను ప్రధాని కూడా దీనిని స్థూలంగా ఆమోదించారని శ్రీ పట్నాయక్ అన్నారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ యీ ప్రణాళికను మూడురోజుల్లో (?) తమ వెంట తీసుకొనివెళ్ళి అమెరికా ప్రెసిడెంటు శ్రీ కెన్నెడీతో యితర విషయాలతోపాటు దీనిని గురించికూడా చర్చిస్తారని ముఖ్య మంత్రి తెలిపారు

పదిమిలియను కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయటానికి ప్రణాళిక తోడ్పడుతుంది ప్రస్తుతం యిక్కడ జలవిద్యుత్ 8 మిలియనుల కిలోవాట్లు మాత్రమే. మూడవ ప్రణాళికా కాలంలో యిక్కడ కొన్ని ప్రాజెక్టులు ప్రారంభించటమౌతుంది.

భారతసేనలు సరిహద్దు అతిక్రమించాయట

ఢిల్లీకి పెకింగ్ ఆక్షేపణ

పెకింగ్ జూను 6 (రాయిటర్)

చైనా-సిక్కిమ్ సరిహద్దులలో చైనా భూభాగంలోకి భారతసేనలు చొచ్చుకు వచ్చాయని ఆరోపిస్తూ పెకింగ్‌లోని భారత రాయబార కార్యాలయానికి మొన్న చైనా మరొక ఆక్షేపణపత్రం అందజేసినటు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

నాథుల ప్రాంతంలో సరిహద్దును అతిక్రమించిన సేనలను ఇండియా ఉపసంహరించుకోవాలని క్రితం నిర్మించిన సావరాలను తొలగించాలని ఈ లేఖలో చైనా కోరింది.

ఎ ఎఫ్ పి విలేఖరి ఇలా తెలుపుతున్నారు

ఇండియా తన సేనలను ఉపసంహరించుకోవడానికి నిరాకరించి కవ్వింపు చర్యలకు ఇంకా కొనసాగించే పక్షంలో చైనా అధికారులతో కలిసి సమష్టిగా దర్యాప్తు జరిపేనిమిత్తం అధికారులను పంపవలసినదని ఇండియాను పెకింగ్ అభ్యర్థించిందని కూడా ఈ లేఖలో పేర్కొన్నారు.

చైనా భూభాగంలోకి భారతసేనలు ప్రవేశించినమాట వాస్తవం కాదని ఇండియా చేసిన ఖండనను చైనా తిరస్కరించింది.

"అమెరికా మద్దతుతో చైనా భూభాగాన్ని భారతసేనలు అతిక్రమిస్తున్నాయి. పైపెచ్చు చైనా సిక్కిమ్ సరిహద్దు దురాక్రమణ వైఖరితో చైనా సేనలను సమీకరించినదని ఇండియా అసత్య దుష్ప్రచారం చేసింది" అని కూడా ఈ లేఖలో పేర్కొన్నారు.

సహకార ఉద్యమవాదులకు కొండా లక్ష్మణ్ విజ్ఞప్తి

హైదరాబాదు జూను 6
(ఎ. ఎస్. ఎస్.)

హైదరాబాదు కేంద్ర సహకార సంఘం అధ్యక్షుడు: రాష్ట్ర సహకార మహాసభ స్వాగత సంఘాధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ ఒక పత్రికా ప్రకటనచేస్తూ ఈనెల 23, 24 తేదీలలో జరిగే సహకార మహాసభను విజయవంతం చేయాలని సహకార వాదులందరికీ విజ్ఞప్తి చేశారు,

(5 వ కాలం తరువాయి)

పదవులు దొరుకుతాయి కాబట్టి కాంగ్రెసును అంటిపెట్టుకున్నారు సోషలిజమ్‌లో వాళ్లలో నూటికి తొంభై తొమ్మండుగురికి నమ్మకం లేదు ఆ సంగతి ప్రధాని నెహ్రూకు తెలుసు కాని ఎంతమంది మీదచర్య తీసుకోవడం? అంచేత గుట్టు మట్టుగా కాలక్షేపం చేస్తున్నారు

* * *

అన్నీ తెలిసిన ప్రతిపక్షాలెందుకు ఏకం కాలేకపోతున్నాయి? పదిహేనేళ్ల తరవాత కూడా, కార్యశక్తియుతమైన ప్రజాస్వామ్య ప్రతిపక్షం ఒకటి బలపడలేదంటే. జయప్రకాశ్ అశోకమెహతా డాక్టర్ లోహియా [illegible] కారకులని చెప్పక తప్పదు. నిజానికి వాళ్ళను విడదీస్తున్నవి సిద్ధాంతాలూ లక్ష్యాలూ కావు. నాయకత్వం కోసం పెనుగులాటే కారణం. భారత దేశంలో రాజకీయాలు నాయకులను ఆశ్రయించుకుని ఉంటాయి సిద్ధాంతాలూ లక్ష్యాలూ-వాటికన్న వ్యక్తుల కక్షలకు ప్రాధాన్యం పాలకవర్గంలోనూ అంతే ప్రతిపక్షాలలోనూ అంతే అందువల్లనే పాలకవర్గంలో నాయకత్వం కోసం నిరంతరం ముఠా తగాదాలు జరుగుతూనే ఉంటాయి వాళ్ళకు పదవి ఒక అదనపు ఆకర్షణ ప్రతిపక్షాల వారికి పదవులు దొరికే అవకాశం లేదు కాబట్టి సిద్ధాంతాల పాకులాటతో నాయకులు వేర్వేరు పార్టీలు పెట్టుకుంటూంటారు అదంతా మన సత్వమూ ఒకటే మనది "పెద్ద" ప్రజాస్వామ్యమే కాని, ప్రాజ్ఞత వచ్చిన ప్రజాస్వామ్యం మాత్రం కాదు. —(గోరా)

సమితి శాంతి రక్షణ కార్యక్రమాల వ్యయం

సభ్యరాజ్యాల వాటాల గురించి నాలుగు ముసాయిదా బిల్లులు

ఐక్యరాజ్యసమితి జూన్ 6

సమితి నిర్వహించే శాంతి రక్షణ కార్యక్రమాలకు ఖర్చులు భరించే విషయమై నాలుగు ముసాయిదా తీర్మానాలు వివిధ ప్రభుత్వాలకు పరిశీలన నిమిత్తం పంపబడినట్లు దౌత్య వర్గాల ద్వారా తెలియవచ్చింది.

పది రాజ్యాలు కలిసి ఇష్టాగోష్టిగా రహస్య సమావేశం జరిపి ఈ నాలుగు ముసాయిదా తీర్మానాలను రూపొందించినవి. ఈ పదింటిలో అయిదు పారిశ్రామిక దేశాలు అయిదు వర్ధమాన దేశాలు ఉన్నవి.

సమితి జనరల్ ఎసెంబ్లీలోని మిగతా 101 దేశాల మధ్య ఆమోదం సాధించవలసి ఉన్నది.

ఇతర ప్రభుత్వాల అభిప్రాయాలు ఇంకా రావలసి ఉన్నందున ఈ తీర్మానాలను ఈ వారం చివరిదాకా సర్వ ప్రతినిధి సభ ప్రత్యేక సమావేశానికి ప్రతిపాదించరనుకుంటున్నారు. సమితి ఆర్థిక చిక్కులను ఈ ప్రత్యేక సమావేశం పరిశీలిస్తున్నది.

ఈ తీర్మానాలలో ఒకటి సమితి శాంతిరక్షణ ఖర్చును భరించడం సభ్యత్వంగల దేశాలన్నిటి బాధ్యత అనీ అయితే కొన్ని దేశాలు ఈ భారమంతా భరించలేనిస్థితిలో ఉండవచ్చుననీ, గుర్తిస్తున్నదని దౌత్య వర్గాల వారు అన్నారు.

ఏ దేశానికి ఆ దేశం ఇచ్ఛికంగా తమ వంతు చెల్లించవలసిన అవసరాన్ని భద్రతా సంఘంలో సభ్యులైనవారికి ఈ విషయంలో ప్రత్యేక బాధ్యత ఉన్నదనీ సమితి తీసుకోవలసివచ్చే చర్యలకు గురి అయ్యేవారి విషయం మాత్రం ప్రత్యేక రాయితీ చూపాలని ఈ తీర్మానం చెబుతున్నదంటున్నారు.

మరొక ముసాయిదా తీర్మానం ఇంతవరకు తమవంతు చెల్లించని దేశాలు ఎంతవరకు త్వరగా చెల్లించేలాగా సెక్రెటరీ జనరల్ ఆదేశాల వారితో ఏర్పాటు చేయాలని, పిదప పరిస్థితిని గురించి సమితికి నివేదించాలని కోరుతున్నదట.

అయా రాజ్యాలు తమవంతు వీలైనంత త్వరగా చెల్లించాలనీ ఇలాగా బాకీ చెల్లించగోరిన మొత్తాలు [illegible] ప్రకటించాలని ఈ తీర్మానం కోరుతున్నదట.

రాజకీయ న్యాయ శాస్త్రకారణాలతో అభ్యంతరాలు చేస్తే దేశాలు సమితి విస్తృత లక్ష్యాలకైనా చెల్లించగలరని ఈ తీర్మానం ఆశాభావం వ్యక్తపరుస్తున్నదట.

మిగతా రెండు ముసాయిదా తీర్మానాలు కాంగోలోను మధ్య ప్రాచ్యంలోనూ శాంతిరక్షణకు సమితి పెడుతున్న ఖర్చులకు ఈ సంవత్సరం ఉత్తరార్థానికి కావలసిన నిధులను గురించి చెబుతున్నవి. మామూలు సమితి బడెటు దామాషాలోనే కాంగోలో ఖర్చుకు కావలసిన దానిలో 30 లక్షల డాలర్లను అన్ని దేశాలమీద పంచుతారు. మిగతా 270 లక్షల డాలర్లుకూడా అదే దామాషాలో పంచుతారు అయితే వర్ధమాన దేశాలమీద పూర్తిగా వేయరు. వారి మామూలు కోటాలో 45 శాతం మాత్రమే వారిమీద వేస్తారు.

ఈ సంవత్సరంలో మిగతా భాగానికి మధ్యప్రాచ్యపు ఖర్చు 95 లక్షల డాలర్లు ఉంటుందనిఅంచనా. ఇందులో [illegible] లక్షల డాలర్లు మామూలు దామాషాలోనూ మిగతాదానిలో వర్ధమాన దేశాలమీద 45 శాతం మాత్రం అదే విధంగా పంచుతారు.

ఈ రెండు సందర్భాలలో కూడా కోటాలకు కావలసిన ధనానికి మధ్య ఉండే తేడా ఐచ్ఛిక విరాళాల ద్వారా భర్తీ చేయగలదని ఆశించబడుతున్నది. విరాళాలు నగదు రూపంలో గాని సేవల రూపంలో గాని కూడా ఉండవచ్చును. తెలిసిన సమాచారాన్ని బట్టి 15 దేశాలు ఈ పరిస్థితికి అంగీకరించినట్లు తెలిసింది. తమదేశాల పార్లమెంటరీ ఆమోదానికి లోబడి వారీ వాగ్దానాలు చేశారు.

ఈ చర్చలలో సన్నిహిత సంబంధం ఉన్నవారు ఈ నాలుగు తీర్మానాలను కలిపి ఒకే ఒట్టుగా తీసుకోవాలని అట్లాకాక కొన్ని భాగాలను మాత్రమే ఆమోదించమంటే అదిఇష్టంకాక పోవచ్చునని నొక్కిచెబుతున్నారు.

బెంగాల్‌లో సారా వాడకం పెరుగుదల

కలకత్తా జూను 6 (పి. టి ఐ)

1952-63 పశ్చిమబెంగాల్ అంతకు ముందు సంవత్సరంకన్నా ఎక్కువ సారాను వినియోగించినది 1962-63లో బెంగాల్ 50 లక్షలలీటర్ల సారా వినియోగించగా అంతకుముందు సంవత్సరం 40 లక్షల లీటర్లు మాత్రమే అయినది.

వచ్చేవారం విల్సన్ రష్యా పర్యటన

లండన్, జూన్ 6 (రాయిటర్)

వచ్చేవారం తాను రష్యా వెళ్ళినప్పుడు ప్రధానంగా మాట్లాడే విషయం బహుశా నిరాయుధీకరణ కావచ్చునని బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు శ్రీ హెరాల్డ్ విల్సను నేడు ఇక్కడ అన్నారు.

కెనడా పర్యటన ముగించుకొని లండన్ తిరిగి రాగానే పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ అయన పై విధంగా అన్నారు.

"వాతావరణంలోనూ, జలగర్భంలోనూ అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి రష్యావారు ఎందుకు అంగీకరించడంలేదో తెలుసుకోవడానికి [illegible]" అని ఆయన అన్నారు.

పశ్చిమ రాజ్యాలతో సహజీవనం కావాలనే అభిమతాన్ని క్రుశ్చేవ్ ప్రదర్శించారని అయితే చైనా రష్యాలోని కొంత మంది బాగా ఒత్తిడితెచ్చి ఉండవచ్చునని అయన అన్నారు.

బ్రిటిష్ యుద్ధమంత్రి శ్రీ జాను ప్రొఫ్యూమో రాజీనామాపై లేబర్ పార్టీ ఏమీ వ్యాఖ్యానించదనీ కానీ అవసరమైతే భద్రతా విషయంలో దర్యాప్తు జరపవలసినదని కోరవచ్చునీ అయన అన్నారు.

'డెప్యూటీ మంత్రుల నియామకం సమర్థనీయమే'

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం కన్వీనర్ ప్రకటన

భోపాల్ జూన్ 6 పి టి ఐ.

మధ్యప్రదేశ్ మంత్రివర్గంలో కొత్తగా ఎనిమిది మంది డెప్యూటీ మంత్రుల నియామకం "సమర్థనీయమని" ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కార్యవర్గం కన్వీనర్ శ్రీ రామేశ్వర్ దయాళ్ తోట్ల నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

ఎన్నికలలో ఓటమికి కారణాల దర్యాప్తుకై కమిటీ ఏర్పాటు

శ్రీ సంజీవయ్యకు అధికారమిస్తూ కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ నిర్ణయం

న్యూఢిల్లీ జూన్ 6 (పి టి ఐ)

పార్లమెంటుకు ఇటీవల జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెస్‌కు పరాజయ సంభవించడానికి కారణభూతమైన పార్టీలోని లోపాలను [illegible] నిమిత్తం ఒక కమిటీని ఏర్పాటు చేయడానికి అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్యకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడు అధికారమిచ్చింది.

"ఈ ఉప ఎన్నికలలో రాజకీయ సిద్ధాంత విమర్శలపాత్ర ఎంతవరకూ ఉన్నదో" అనే విషయంపై కూడా ఈ కమిటీ పరిశీలిస్తుంది.

ఇటీవల ఉపఎన్నికలలో కాంగ్రెస్ పరాజయాలపై వర్కింగ్‌కమిటీ "స్వేచ్ఛగానూ నిష్పాక్షికంగానూ" చర్చ జరిపింది.

అయా ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలు ఆ కేంద్రాలలో నియామకమైన ఎ ఐ సి సి పరిశీలకులు పంపిన నివేదికల ప్రాతిపదికపై ఈ చర్చ జరిగింది. వర్కింగ్ కమిటీ నేటి మూడు గంటల సమావేశంలో ఈ విషయానికే అధిక ప్రాధాన్యత లభించింది.

ఈ సమావేశ వివరాలను పత్రికలకు వెల్లడించలేదు కానీ కేంద్ర మంత్రివర్గం నుండి శ్రీ హాఫిజ్ మహమ్మద్ ఇబ్రాహీమ్ రాజీనామా చేసే విషయం మాత్రం అసలు చర్చకు రాలేదని సమావేశవర్గాలవారు ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

జార్ఖండ్ పార్టీ విలీనం

కాంగ్రెసులో విలీనం కావడానికి జార్ఖండ్ పార్టీ సంసిద్ధత తెలపడంపట్ల హర్షం ప్రకటిస్తూ వర్కింగ్ కమిటీ ప్రత్యేకంగా ఒక తీర్మానం ఆమోదించింది. ఈ విలీనం సమస్యను కాంగ్రెస్ అధ్యక్షునితోగల కమిటీకి పంపింది. ఈ కమిటీలో శ్రీయుతులు వి. యన్, ఝా వి. పట్నాయక్, పి. సి. సేను సభ్యులుగా ఉన్నారు. విలీనం షరతులపై జార్ఖండ్ పార్టీ నాయకులతో చర్చలు జరపవలసినదని ఈ కమిటీ కోరారు. ఒకటి రెండు వారాలలో ఈ కమిటీ నివేదిక సిద్ధం కావచ్చుని భావిస్తున్నారు.

ఐ సి సి. వచ్చే సమావేశం వచ్చే అక్టోబరులో రాజస్థాన్‌లో జరపాలని వర్కింగ్ కమిటీ నిర్ణయించింది. ఎ ఐ సి.సి సమావేశం గోవాలో జరపాలని లోగడ నిర్ణయించడం జరిగింది. కానీ, గోవాలో అప్పటి వాతావరణ పరిస్థితులనుబట్టి లోగడ నిర్ణయాన్ని మార్చుకోవడం జరిగింది. అయితే వచ్చే సంవత్సరం ఎ ఐ సి.సి. సమావేశాన్ని గోవాలోనే జరపాలని నిర్ణయించారు.

కాంగ్రెస్‌లో ప్రవేశాన్ని కోరుతూ విదేశాలలోని ముఖ్యంగా ఆఫ్రికా ఇంగ్లండులలోని భారతీయులు చేసిన అభ్యర్థనను వర్కింగ్ కమిటీ పరిశీలించింది. భారతదేశంలోని ఏదో ఒక ప్రదేశ్ కాంగ్రెస్‌లో ప్రాథమిక సభ్యులుగా నమోదుఅయితే విదేశాలలో ఉన్న భారత జాతీయ కాంగ్రెస్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని వర్కింగ్ కమిటీ నిర్ణయించింది.

యువజన కాంగ్రెస్ ఏ విధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నదీ పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించడానికి మార్గాలు సూచించే నిమిత్తం ఒక కమిటీని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ అధ్యక్షునికి వర్కింగ్ కమిటీ అధికారమిచ్చింది.

కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రధానితోపాటు ఈ క్రిందివారు కూడా నేటి సమావేశానికి హాజరైనారు.

శ్రీయుతులు మురార్జీ దేశాయ్, లాల్ బహదూర్ శాస్త్రి, జి. ఎల్ నందా జగజీవనరాయ్, హాఫిజ్ మహమ్మద్ ఇబ్రాహీమ్ సి. సుబ్రహ్మణ్యం శ్రీమతి ఇందిరాగాంధీ, యు ఎన్. ధేబర్, వి కె. కృష్ణమీనన్, అతుల్య ఘోష్ దర్బార్ సింగ్. సాదిక్ అలీ డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు, ఆంధ్ర, బీహార్ బెంగాల్ రాజస్థాన్ ఒరిస్సా గుజరాత్ ఉత్తర ప్రదేశ్ మైసూర్ ముఖ్య మంత్రులు.

"చైనారాజ్య విస్తరణకు అడ్డుగోడ భారతదేశం"

ఆస్ట్రేలియా పత్రిక వ్యాఖ్యానం

న్యూఢిల్లీ జూన్ 6

ఆస్ట్రేలియా ప్రభుత్వంలో సప్లయ్ శాఖమంత్రి భారత దేశాన్ని సందర్శించడాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ "సిడ్నీ మార్నింగ్ హెరాల్డ్" అన్న పత్రిక, ఉభయ దేశాలమధ్య పెంపొందుతున్న సన్నిహిత సంబంధాలను ఈ సందర్శనలు సూచిస్తాయని వ్రాసింది.

"భారత దేశంతో సన్నిహిత సంబంధాలు" అన్న శీర్షిక క్రింద వ్రాస్తూ ఆ పత్రిక యిలా చెప్పింది:

చైనా దురాక్రమణను ప్రతిఘటించ భారత దేశం తన రక్షణ శక్తిని పెంపొందించుకోటంతో సహాయం చేయాలని ఆస్ట్రేలియా తొందరపడుతున్నదంటే అందుకు, తోటి కామన్వెల్తు రాజ్యానికి అండగా వుండాలన్న కోరికతోపాటు తన భద్రతకు కూడా అది అవసరమని గుర్తించటమే కారణం.

"భారతదేశంపై చైనా దురాక్రమణ విజయవంతమైతే అదిఆగ్నేయ ఆసియా అంతకూ ప్రమాదంఅవుతుంది.

"మలయా ప్రధానమంత్రి చెప్పినటు చైనా విస్తరణ కార్యక్రమానికి భారత దేశం ఆదర్శంలోనేగాక భౌగోళికంగా గూడా అడుగోడలా నిలిచి వున్నది. కమ్యూనిజం శ్రేష్ఠమైందని ఆసియాలో చెప్పుకోవాలంటే కూడా వీలుండటం లేదు పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి భారతదేశం గొప్ప దృష్టాంతాన్ని చూపుతున్నది.

తుఫాను వల్ల కలిగిన నష్టంపై త్రిపుర కమిషనర్ నివేదిక

న్యూఢిల్లీ, జూను, 6

త్రిపురలో దక్షిణ సబ్-డివిజన్లలో తుఫానువలన పెద్ద నష్టం సంభవించిందని త్రిపుర చీఫ్ కమిషనర్ నుంచి ఢిల్లీకి అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

సబ్రూం సబ్ డివిజనులో సుమారు వెయ్యి కుటుంబాలు కష్టాలకు గురైనాయి గుడిసెలలో నూటికి 90 దెబ్బతిన్నాయి. అమర్పూర్ సబ్ డివిజనులో నూటికి 45 వరకు బెలోనియా సబ్ డివిజనులో నూటికి 15 వరకు నష్టమైనాయి.

తుఫానువలన కష్టాలకు గురైనవారికి వెంటనే తగు సౌకర్యాలు కలిగించటానికి రూ 5 లక్షలు మంజూరు చేయటమైందని కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ చీఫ్ కమిషనర్‌కు తంతివార్త పంపింది అంతేగాక యింకా సహాయం కావాలో ఆ విషయమై ఆర్థికమంత్రిత్వశాఖతో చర్చలు జరుగుతున్నాయని గూడా తెలిపింది.

తుఫానువల్ల కష్టాలకు గురైన ప్రతి కుటుంబం అడవి నుంచి ఉచితంగా రాయల్టీ చెల్లించఅవసరం లేకుండా వెదురు బొంగులను తీసుకొని వెళ్ళవచ్చుని చీఫ్ కమిషనర్ అప్పుడే ఉత్తరువు చేశారు. ప్రతి కుటుంబానికి కొంత డబ్బునుగూడా ఆయన యిచ్చారు.

ప్రపంచ శాంతికి దోహదం చేస్తున్న నెహ్రూ-నాసర్ మైత్రి

కైరోలో శ్రీ హుమాయూన్‌కబీర్ ప్రసంగం

కైరో. జూన్ 6 (పి, టి. ఐ)

ఇండియా వైజ్ఞానిక పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ ఇక్కడ ప్రసంగిస్తూ ఇండియా. ఐక్యఅరబ్ రిపబ్లిక్ మధ్య సాంస్కృతిక, విద్యా, వైజ్ఞానికాది రంగాల్లో పరస్పరసహాయ సహకారాలు ఇతోధికంగా వృద్ధి చెందాలన్నారు.

వివిధ రంగాలలో సంబంధాలు వృద్ధి చెందడంవల్ల ప్రపంచశాంతికి దోహదకరం కాగల విధంగా అనేక సమస్యలపై సమైక్య దృక్పథం ఏర్పడగలదని ఆయన అన్నారు.

ఐక్యఅరబ్ రిపబ్లిక్ వైజ్ఞానిక పరిశోధన శాఖమంత్రి డాక్టర్ సాలెహ్ హిదాయత్ తన గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ శ్రీ కబీర్ పై విధంగా అన్నారు.

నెహ్రూ - నాసర్ మైత్రిని శ్రీ హుమాయూన్ కబీర్ విశేషంగా కొనియాడుతూ ఈ ఉభయ నాయకుల స్నేహం ఈ రెండు దేశాలకే కాక ఆఫ్రికా ఆసియా సమైక్యతకు ప్రపంచ శాంతికికూడా అత్యంత ప్రధానమైనదన్నారు.

శ్రీ కబీర్ నిన్న ఐక్య అరబ్ రిపబ్లిక్ అణుశక్తి పరిశోధనా కేంద్రాన్ని సందర్శించారు.

బొంబాయికి తిరిగి రావడానికి ముందు ఆయన ప్రెసిడెంట్ నాసర్‌ను కలుసుకొంటారు.



పిప్ చల్లి
అవి ఎట్లు
చస్తయో చూడండి.
బాంబె
కెమికల్స్
ప్రైవేట్
లిమిటెడ్.

షేర్లలో వాయిదా వ్యాపారంపునరుద్ధరణకు ప్రభుత్వ అనుమతి

న్యూఢిల్లీ జూను 6 (పి. టి. ఐ)

బొంబాయి. మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజీలలో షేర్ల వాయిదా వ్యాపారం పునః ప్రారంభించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చినది అయితే కొన్ని షరతులకు లోబడి ఈ వాయిదా వ్యాపారం అనుమతించబడుతుంది ఈ ఉత్తర్వు వెంటనే అమలులోకి వస్తుంది అవాంఛనీయమైన సట్టా వ్యాపారాని రోధానికిగాను 1962 నవంబర్ 29 వ తేదీన స్టాక్ ఎక్స్ఛేంజీలలో వాయిదా వ్యాపారాన్ని ప్రభుత్వం నిషేధించినది.

ఉస్మానియా పట్టభద్రుల సంఘం

సెప్టెంబరులో జరిగే ఉస్మానియా విశ్వ విద్యాలయం పి. యు. సి, బి ఏ, బి ఎస్. సి. పరీక్షలకు వెళ్ళదలచినవారికి శిక్షణను ఉస్మానియా గ్రాడ్యుయేట్ల సంఘం శిక్షణనిస్తుంది. ఈ శిక్షణ తరగతులు ఎగ్జిబిషను గ్రౌండ్స్‌లో జూన్ 10వ తేదీన ఆరంభమవుతాయి, ఉదయం, సాయంత్రం వుంటాయి. చేరదలచుకున్నవారు వివరాలు, దరఖాస్తు ఫారాల కోసం పైన తెలిపిన చోటుకు వెళ్ళవచ్చును.

ఇంగ్లీషు తరగతులలో నిజాం కళాశాల అంగ్ల విభాగపు మాజీ అధిపతి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంగ్లంలో రిటైర్డ్ రీడరు అయిన శ్రీ ఏ. పి. రామరత్నం: [illegible] మేథమేటిక్స్‌లో శ్రీ ఎన్. శ్యామయ్య (రిటైర్డ్ ప్రిన్సిపాల్. డి.ఇ.ఓ) ఇతర సైన్సు గ్రూపు సబ్జక్టులలో మరొక అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తర్ఫీదు నిస్తారు.

జూన్ 9వ తారీఖుతో అడ్మిషన్లు పూర్తవుతాయి.

గౌ॥ కార్యదర్శి

ఉపాధ్యాయుల జీతాలు పెంచడానికి తృతీయ ప్రణాళికలో 90కోట్ల వ్యయం

న్యూఢిల్లీ జూన్ 6

ఎలిమెంటరీ స్కూళ్ళు, సెకండరీ స్కూళ్ళు విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయుల జీతాలను పెంచటానికిగాను భారతదేశం తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో సుమారు రూ. 90 కోట్లు ఖర్చు చేయగలదు. వ్యవసాయ కళాశాలలు, వైద్య కళాశాలలలోని ఉపాధ్యాయుల జీతాలను పెంచటం మూలకంగా అయ్యే అదనపు ఖర్చు దీనిలో లేదు.

"ఆసియాలో ఉపాధ్యాయుల హోదా" అన్నదానిపై ఇక్కడజరిగిన గోష్ఠిలో ఈరోజున [illegible] ఉపన్యసిస్తూ ప్రణాళికారచన సంఘసభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ ఈ విషయాన్ని తెలిపారు. విద్యాబోధన వృత్తి తాలూకు సంస్థల ప్రపంచ సమాఖ్య ఈ గోష్ఠిని యేర్పాటు చేసింది.

సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసమే ఉపాధ్యాయులు విద్యార్థులను వినియోగించుకోటం ఈ దేశంలోను ఆసియాలోని యితర దేశాలలోను జరుగుతున్నదనీ అందువల్ల అటు ఉపాధ్యాయులకు యిటు విద్యార్థులకు ఎక్కువ హాని జరుగుతుందని అయన చెప్పారు. దేశంలోని యితర పౌరులకు వలె ఉపాధ్యాయులకు గూడా దేశ రాజకీయ జీవితంలో పాల్గొనడానికి హక్కు వున్నప్పటికీ వారు తమ రక్షణ కిందవున్న విద్యార్థులను తమ రాజకీయ భావాల ప్రచారం కోసమని ఉపయోగించరాదని గూడా అయన అన్నారు.

దేశం రూపురేఖలను ఉద్దేది ఉపాధ్యాయులేననీ, సమర్థులైన ఉపాధ్యాయులు వుండటాన్ని బట్టే పాఠశాలల ప్రాభవం రకం నిర్ణయించబడుతుందనీ అందుచేతనే విద్యా బోధన వృత్తి హోదాను ఆర్థికంగాను సాంఘికంగాను పెంచటం అవసరం అని అయన చెప్పారు.

ఉపాధ్యాయుల జీతాలను అధికం చేయటం ద్వారా వారి ఆర్థికస్థాయిని పెంచటానికి తృతీయ పంచవర్ష ప్రణాళికలో ప్రాముఖ్య మివ్వబడిందని గూడా శ్రీ శ్రీమన్నారాయణ్ అన్నారు. చతుర్థ పంచవర్ష ప్రణాళికలో ఉపాధ్యాయులజీతాలను యింకా పెంచవలసిన అవసరముందని ప్రణాళికారచన సంఘం గుర్తించిందని గూడా అయన చెప్పారు.

ఉపాధ్యాయుల విధులను బాధ్యతలను గురించి ముచ్చటిస్తూ శ్రీ శ్రీమన్నారాయణ ఉపాధ్యాయులకు తమ స్వంత రాజకీయభావాలు వుండవచ్చునీ అయితే తమ అధీనంలో విద్యాసంస్థలలో వాటికి ప్రచారం చేయడానికి వారు ప్రయత్నించరాదని అయన చెప్పారు. ఉపాధ్యాయుల మూలకంగా ఒక పాఠశాల, లేదా కళాశాల సంకుచిత పార్టీ రాజకీయాలలోకి ప్రవేశిస్తే అది చివరకు చితికిపోక తప్పదనీ అది విద్యకే అపారమైన హాని కలిగిస్తుందనీ ఆ విషయంలో తనకు ఎట్టి అనుమానమూ లేదనీగూడా అయన చెప్పారు.

'తెలుగువారి జాతీయ జీవనం'

సీతాఫలమండి గ్రంథాలయంలో శ్రీ నిడదవోలు వెంకటరావు ప్రసంగం

సికింద్రాబాద్, జూన్ 6

సీతాఫలమండి గ్రంథాలయం నిన్న సాయంత్రం శ్రీ నిడదవోలు వెంకటరావు "తెలుగువారి జాతీయ జీవనం" అనే విషయంపై ప్రసంగించారు. గ్రంథాలయ కార్యదర్శి శ్రీ ఎం. వియన్. చంపతిరావు శ్రీ వెంకటరావును సభికులకు పరిచయం చేసారు.

శ్రీ నిడదవోలువారు ఇలా ప్రసంగిస్తూ మన ఆచార వ్యవహారాలవల్ల మన నాగరికత తెలుస్తుందనీ మన తెలుగు వారి నాగరికత అతి ప్రాచీనమైనదని అన్నారు. ఆంధ్రులకంటె అతి ప్రాచీనులు తెలుగువారని ఆంధ్రులు ఉత్తరాదినుంచి వచ్చారనీ తెలుగువారు అవచ్చినవైదిక ధర్మాలను గ్రహించారనీ ఆయన అన్నారు. "మించుపల్లి" కావ్యాన్ని పఠించారు. కార్యదర్శి వందన సమర్పణంచేశారు.

ఘరానా దొంగకు 4 మాసాలు కఠినశిక్ష

హైదరాబాదు, జూన్ 6

